# పేదల భూములు ఆక్రమిస్తున్న ముఠాలను కఠినంగా శిక్షించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్



**అమీన్ పూర్, జనవరి 13, ( సిరిన్యూస్)** : పేదల భూములు ఆక్రమిస్తున్న మూటలను బుకబ్జాదారులను తక్షణమే గుర్తించి కఠినంగ శిక్షించాలని వారి భూములను బుకబ్జాదారుల నుండి కాపాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ డిమాండ్ చేశారు.పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మునిసిపల్ పరిధి పెద్ద కంజర్ల గ్రామంలో బీజేపీ నాయకులు రవీందర్ యాదవ్ పెద్దల ఆస్తి అయినటివంటి సర్వే నెంబర్ 125,101,102 సర్వే నెంబర్ లలో గత 50 సంవత్సరాల నుండి కబ్జాలో ఉండటమే కాకుండ పట్టాదారు పాసుపుస్తకం కూడ కలిగివుంది రైతుబంధు కూడ తీసుకుంటున్నారని అలాంటి భూమిపై కబ్జాదారుల కన్నుపడి రాత్రికి రాత్రి గుండాలతో కడీలు పాతి కబ్జాచేయడానికి ప్రయత్నించగ రవీందర్ యాదవ్ కుటుంబ సభ్యులు అడ్డుకొన్నారు వారికి బీజేపీ నాయకులు అండగ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్త మండల అధ్యక్షులు వీరేశం ప్రధాన కార్యదర్శి సుధాకరరెడ్డి మొదలగు వారు స్థలం దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులకు మద్దత్తు ప్రకటించారు. కబ్జారాయుళ్లు పాతిన కడీలను తొలగించారు. ఆది చూసి కబ్జారాయుల్లు కాలి చేసి వెళ్లిపోయారు. ఈసందర్భంగ బీజేపీ నాయకులు మాట్లాడుతూ కబ్జారాయుల్లా పట్ల పోలీసులు కఠినంగా వ్యాహరించి కేసులు నమోదు చేసి, బాధితులకు న్యాయంచేయాలని, కబ్జారాయులను గుర్తించి శిక్షించాలని కోరారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ తరపున కార్యచరణ రోపొందించి పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు అదేల్లి రవీందర్, పటాన్చెరు అసెంబ్లీ కన్వినర్ శ్రీనివాస్ గుప్త, మండల బీజేపీ అధ్యక్షులు వీరేశం, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీరేం చేశారు

- బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు
- మేము చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాపై నిందల
- నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**సదాశివపేట. జనవరి 13. (సిరి న్యూస్)** : సదాశివపేట పట్టణంలో మంగళ వారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడిన మాటల తీరుపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని జగ్గారెడ్డి చెప్పడంతో దానిపై బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక జగ్గారెడ్డి పై అనేక విమర్శలు చేశారు. ఇలాంటి విమర్శలు మానుకోవాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ టిఆర్ఎస్ నాయకులు మాటలతో విరుచుకుపడ్డారు. పదేళ్లలో రేషన్ కార్డుల విషయంలో ఒక్కసారి కూడా ఎమ్మెల్యే స్పందించలేదు, హాయిగా ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై విమర్శ లు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం రాగానే అర్హులైన వాళ్లందరికీ రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సబ్సిడీ కింద గ్యాస్ అలాంటి పథకాలను ప్రజలకు అందించడం జరిగింది. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పథకాలు ప్రజల్లో సఫలం అవడంతో బిఆర్ఎస్ నాయకులకు ఏం చేయాలో తోచక కాంగ్రెస్ పై అనేక మార్లు విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం, కొత్తగుల్ల శేఖర్, శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, గుండు రవి, రాయపాడు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, శరత్ చంద్ర, వాజిద్, సజ్జి, రాములు గౌడ్, లతీఫ్, వీరన్న, హైటెక్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి
- సిర్గాపూర్ ఎస్సై మహేష్

**నారాయణఖేడ్ జనవరి 13 (సిరి న్యూస్)**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా హై స్కూల్ ప్రాంగణంలో సిర్గాపూర్ ప్రజలచే స్థానిక పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,మైనార్లకు వాహనాలు ఎవరు ఇవ్వద్దని కోరారు.ఎవరైనా ఇష్టానుసారంగా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా రోడ్లపైకి వస్తే చట్టపరమైన చర్యలతో ఫైన్ విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ సర్పంచ్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముత్తంగి లో ముగ్గుల పోటీలకు
# హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు , జనవరి 13, (సిరి న్యూస్)** : ముత్తంగి డివిజన్ పరిధి లోని సాయి ప్రియ కాలనీలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని సీనియర్ నాయకులు ఆబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి.. అత్యుత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎం ఆర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల ఆబేద్ ను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం

**అందోల్ జనవరి 13 (సిరిన్యూస్)** :(అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ నర్ర నరహరిరెడ్డి, రాష్ట్ర టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, నారాయణ, పట్లూరిశివశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, రామా గౌడ్, చాపల వెంకటేశం, సారా శ్రీధర్, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్ , షకీల్ , పుర్ర సంతోష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రొయ్యల సత్యం, రొయ్యల శేఖర్, శివ, సాబేర్ ,తుడుం రాజు, మొగులయ్య, బబ్లు, సుధాకర్ గౌడ్ , తాల్క లక్ష్మణ్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డ్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం





**అందోల్ జనవరి 13 (సిరి న్యూస్)**(అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో రాజరాజేశ్వరం దేవాలయం నుండి మధ్యరంగం వైపు టీయుఎఫ్ ఐ డి నిధుల నుండి సుమారు 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి మాజీ కౌన్సిలర్ నాని ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ లో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలకు తన వెనుదంటి సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం, ఉల్వల శ్రీనివాస్, నాగులపల్లి దశరథ్, ఉల్వల మల్లేశం, సయ్య కార్తీక్, ఉల్వల కుమార్, లింగ లక్ష్మణ్, అల్లే మల్లయ్య, శివ స్వాముల ప్రశాంత్, రాకేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.